TIMES OF VARTHA (13-03-24)FF_times of varha main (13-2).qxd 3/13/2024 4:45 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 13 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 248 | పేజీలు 08 | వెల : 6/-

## కాంగ్రెస్, బీఆర్ఎస్

# అవినీతి పార్టీలు

- వారిది మజ్లిస్ ఎజెండానే: అమిత్ షా
- ఎంఐఎం ఎజెండా ప్రకారమే కాంగ్రెస్, బీఆర్ఎస్ నడుచుకుంటున్నాయి
- ఆ మూడూ కుటుంబ పార్టీలే అని బీజేపీ అగ్రనేత అమిత్ షా ధ్వజం
- యూపీఏ హయాంలో కుంభకోణాల్లో మునిగితేలారో, లేదో రేవంత్‌రెడ్డి చెప్పాలి
- రాష్ట్రంలో 12 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఎంఐఎం ఎజెండా ప్రకారమే నడుచుకుంటున్నాయని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ మజ్లిస్‌కు భయపడి సభా సంప్రదాయాలు, నియమాలు తోసిరాజని అక్బరుద్దీన్‌ను ప్రొటెమ్ స్పీకర్ చేసిందన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడే ఈ మూడు కుటుంబ పార్టీలు హైదరాబాద్ విముక్తి దినోత్సవాన్ని, సర్దార్ వల్లభాయ్

మిగతా 8లో..

## అమిత్ షా వచ్చింది

# దోచుకోవడానికే..

- ఒక్క హామీ అమలు చేయలేదు
- బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ
- ఐదేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా..: మహిళాశక్తి పథకం ప్రారంభ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ఇబ్బందులున్నా కోటి రుణం ఇస్తాం : మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దోచుకునేందుకే ఇక్కడకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల రాష్ట్ర స్థాయి మహిళా సదస్సులో ఆయన మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించారు. మహిళా శక్తి పాలసీ డాక్యుమెంట్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ బీజేపీకి తెలంగాణ ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండించిన పంటలను కొన్నారా? అని అడిగారు. రైతుల ఆదాయాన్ని రెండు రెట్లు పెంచుతామనీ హామీ ఇచ్చి, అది అమలు చేయకపోగా ఢిల్లీలో నిలదీసిన రైతులపై కాల్పులు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలతో అదానీ, అంబానీలకు మేలు చేసే



చర్యలే తీసుకున్నారని ఎద్దేవా చేశారు. అందరికీ ఇండ్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ మోసం చేసిందనీ, పేదలు ఇంకా గుడిసెల్లోనే బతకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 8లో..

## కేన్స్ కంపెనీ తరలిపోతున్నది

## తరలిపోతున్న పెట్టుబడులపై కెటిఆర్ ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణలో ఏర్పడిన పెట్టుబడుల సంస్థ పక్క రాష్ట్రానికి తరలిపోతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయంలో రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాగా అవి తరలిపోతున్నందుకు తమ కృషి నిష్ఫలం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెమీ కండక్టర్ రం గంలో కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్ సెమికాన్ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్‌కు తరలిపోతున్నట్లు వచ్చిన వార్తలపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఇదే కంపె నీ గతంలో కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధమైనప్పుడు ఎన్నో ప్రయత్నాలు చేసి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించామని గుర్తు చేశారు. కొంగరకలాన్ లో ని ఫాక్స్‌కాన్ పరిశ్రమకు దగ్గరగా భూమి కేటాయింపు కావాలంటే కేవలం పది రోజుల్లోపే అవసరమైన భూ మిని కేటాయించి, కంపెనీని ఒప్పించినట్లు వివరించా రు. కేన్స్ కంపెనీ యూనిట్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్స్ తయా రీ రంగంతోపాటు సెమీ కండక్టర్ పరిశ్రమ ఎకో సిస్టమ్ కు అత్యంత కీలకమైనదని, పరిశ్రమ వస్తే రెండు రంగా ల్లో తెలంగాణ రాష్ట్రం మరింత పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కంపెనీ యాజమాన్యా న్ని సంప్రదించి, వారితో చర్చలు జరిపి తెలంగాణ రాష్ట్రంలోనే పెట్టుబడులను కొనసాగించేలా ఒప్పించాలని సూచించారు.

### 'కెసిఆరే మళ్లీ గెలిస్తేనే బుక్కెడు బువ్వ' : ఓ రైతు వీడియోపై కెటిఆర్ స్పందన

మరోవైపు పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఓ రైతు వీడియోపై మాజీ మంత్రి కెటిఆర్ స్పందించారు. కెసిఆరే మళ్లీ గెలిస్తేనే తమకు బుక్కెడు బువ్వ అన్న నల్గొండ జిల్లా ముశంపల్లికి చెందిన మల్లయ్య అనే రైతును తాను త్వరలోనే వెళ్లి కలుస్తానని వెల్లడించారు. మల్లయ్య అనే రైతు మాట్లాడిన మాటలను ఓ వ్యక్తి రికార్డు చేసి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.కెసిఆర్ వచ్చిన తర్వాతనే బుక్కెడు బువ్వ తిన్నామన్న మల్లయ్య, ఇవాళ పొలాలు ఎండిపోతున్నాయి, మేకలు మేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఎక్కడున్నా

మిగతా 8లో..

# నేనే గెలిచుంటే దేశాన్ని చైతన్యం చేసేటోన్ని

- కాంగ్రెస్ పాలన చూస్తే.. సమైక్య పాలకులే నయమనిపిస్తోంది
- 420హామీలు అమలు అటకెక్కించి.. ఢిల్లీకి మూటలు జారేస్తున్నరు
- పండవెట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంటనంటూ బెదిరిస్తుర్రు
- ముఖ్యమంత్రిస్థాయి నేత మానవబాంబు అవుతానంటారా?
- క్లీన్ క్యారెక్టర్ ఉన్న వినోద్‌ను పార్లమెంట్‌కు పంపాలి : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను చూస్తే.. నాటి సమైక్య పాలకులే నయమనిపిస్తోంది. 420 హామీలు ఇచ్చి.. ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చి.. నేడు ఢిల్లీకి మూటలు జారేస్తున్నారు. ఆరు గ్యారంటీలు, కరెంటు సంగతి అడిగితే పండవెట్టి తొక్కుత.. పేగులు మెడకేసుకుంటా నంటూ బెదిరిస్తున్నారు.. అసలు ముఖ్యమంత్రి స్థాయి నేత మానవబాంబు అవుతా అంటూ మాట్లాడొచ్చునా?. ఇసుక జారి రెండు పిల్లర్లు కుంగిన మేడిగడ్డ బరాజ్‌తో దేశమే మునిగిపోయినట్టు రచ్చ చేస్తున్నారు.. దాన్ని సరిచేసి ఎండాకాలంలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా కడుపు మాడ్చుతున్నరు. ఒకట్రెండు రోజుల్లో టీవీలకొస్త.. కాళేశ్వరం విలువను వివరిస్తా. పార్లమెంట్‌లో గులాబీ జెండాను ఎగవేయాలి' అంటూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నిక పోరు నేపథ్యంలో కదనభేరి పేరుతో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ వేదికగా ఎస్సారార్ మైదానంలో మంగళవారం సాయంత్రం బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'రైతుల దయనీయ పరిస్థితి చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని, పంటలు ఎండిపోతున్నా పాలకులకు దయ రావట్లేదని అన్నారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతూ రాష్ట్రాన్ని ఆగం



చేశారని, ఇదంతా చూస్తుంటే సమైక్య పాలకులే నయమనిపిస్తోందని తెలిపారు. తెలంగాణలో మొన్న తాను గెలిచి ఉంటే.. దేశాన్ని చైతన్యం చేసేవాన్ని, తాను దిగిపోగానే కరెంట్, రైతుబంధు కట్ అయ్యాయని అన్నారు. 'ఒక పన్ను వదులైతే మొత్తం పళ్లను రాలగొట్టుకుంటామా? కాళేశ్వరంలో ఇసుక జారి రెండు పిల్లర్లు కుంగితే దేశమే మునిగిపోతోంది' అని రచ్చ చేస్తున్నారని

మిగతా 8లో..

# కావాలనే చిన్నపీటపై కూర్చున్నా

- నాకు ఎలాంటి అవమానం జరగలేదు
- సోషల్ మీడియాలో అర్థం లేని వ్యాఖ్యలు
- సింగరేణిలో ఈ ఏడాది 1900 ఉద్యోగాలు భర్తీ : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
డిప్యూటీ సిఎంగా రాష్ట్రాన్ని శాసిస్తున్నాను, నేనెవరికో తలవంచే వాడిని కాదు, ఎవరో పక్కన కూర్చోబెడితే కూర్చునేవాడిని కాదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బంజారాహిల్స్‌లోని రోడ్డు నం. 12లో జరిగిన సింగరేణి గెస్ట్ హౌస్ శంకు స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం యాదాద్రి దేవాలయంలో జరిగిన సంఘటనపై ఆయన స్పందిస్తూ.. ఆత్మగౌరవాన్ని చంపుకునే మనస్తత్వం నాది కాదు. నేను కావాలనే యాదాద్రి దేవాలయంలో వేద పండితుల ఆశీర్వచన సమయంలో చిన్న పీట మీద కూర్చునట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నా నిర్ణయాలే కీలకమన్న ఆయన ఆర్థిక విద్యుత్తు ప్రణాళిక శాఖలకు ఉప ముఖ్యమంత్రి తాను వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోటోతో కావాలనే ట్రోల్ చేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. సింగరేణి కాలరీస్‌కి సంబంధించి 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్‌లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్‌కి సంబంధించిన జిల్లా అయిన ఖమ్మం చెందిన వ్యక్తి గా ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

### ఈ ఏడాదిలో సింగరేణిలో 1900 ఉద్యోగాలు భర్తీ చేస్తాం

సింగరేణి ప్రాంత నిరుద్యోగ

మిగతా 8లో..

## త్వరలో అర్హులందరికీ

# తెల్లరేషన్ కార్డు

- త్వరలో అర్హులందరికీ తెల్లరేషన్ కార్డు- క్యాబినెట్ నిర్ణయాలు
- 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.22,500కోట్లు
- ఇరిగేషన్ అక్రమాలపై విచారణకు జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలోని అర్హులందరికీ త్వరలో తెల్లరేషన్ కార్డులందించాలని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. క్యాబినెట్ నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను రూ. 22,500 కోట్లతో నిర్మించేందుకు క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.



లబ్ధిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయనున్నట్టు మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అక్రమాలను నిగ్గుతేల్చేందుకు

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-03-2024


## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని పురస్కరించుకొని పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు వుద్దేర ఆనంద్ కుమార్ మంగళవారం ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక యువజన నాయకులు వుద్దేర రాజ్ కుమార్,, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాపూర్ కుషాల్ లతో కలిసి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు అహర్నిశలు కష్టపడి మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు బహుమతిగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,దేవేందర్, మోహన్, సురేంద్ర, మధు, శ్రీనివాస్ ,గంగామణి లు పాల్గొన్నారు.

# జీవితంలో మానసిక ఆరోగ్యం ముఖ్యమైనది

**టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్**
ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ మండలం కల్వరాల గ్రామ సంఘ సమావేశంలో మానసిక ఆరోగ్యం, మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగంలో యువత, ప్రజలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు అంశాల పై అవగాహన కల్పించడం కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ కుటుంబ%శీ%లో మానసిక ప్రశాంతత కోల్పోతే కుటుంభం మరియు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లలు చదువువుపై ప్రత్యేక శ్రద్ద చూపించరు కుటుంభం మానసికంగ ఆరోగ్యంగా ఉన్నప్పుడు అన్నీ సక్రమమంగా జరుగుతాయి.మానవ అక్రమ రవాణా ప్రపంచంలో పెట్టుబడి లేకుండా జరిగే అతి పెద్ద వ్యాపారం ఇది అప్పుడే పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వాళ్ళను కూడా ఎత్తుకెళ్తారు. శరీరాలతో వ్యాపారం, బిక్షాటన, మాదక ద్రవ్యాల స్మగ్లర్లు, శరీర అవయవాలను అమ్ముకోవడం, విదేశాలకు వ్యక్తులను ఎగుమతి చేయడం చేస్తారు. ఒకప్పుడు పట్టణాలకు



పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు విపరీతంగా పెరిగిపోయింది పిల్లలు మరియు పెద్దలు తేడా లేకుండా మాదక ద్రవ్యాలకు బానిస అయి విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, సామజిక మాధ్యమాల (వాట్సప్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్,యూట్యూబ్ మొదలగునవి) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే దైర్యంగా ఎదుర్కోవాలని అని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు. అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం కార్యదర్శి వి. రచన, సిసి కృష్ణాంజలి, ఐ.యస్.ఆర్.డి సంస్థ ప్రతినిదులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడ శ్రీరామ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో మంగళవారం మజ్జిగ పంపిణి ప్రారంభించటం జరిగింది.మొదటి రోజు 500 మందికి మజ్జిగ ప్యాకెట్ లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమం 51 రోజుల పాటు కొనసాగుతుంది అని రామ్ ఫౌండేషన్ ఫౌండర్ నాగరాజు తెలిపారు. ఈ సామాజిక సేవలో ఎవరైనా పాలుపంచుకోవాలనుకుంటే తమను సంప్రదించాలని ఆయన కోరారు. మానవసేవ ఏ, మాధవ సేవగా భావిస్తూ చేపడుతున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో దయార్థ హృదయం భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## ప్రజాస్వామ్యంలో విలేకరులపై దాడులు సరికాదు

**విలేకరి పై దాడిని ఖండించండి.. మందమర్రి ప్రెస్ క్లబ్ ఖండన**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
చెన్నూరు ప్రజాజ్యోతి రిపోర్టర్ వెంకటేష్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినటువంటి సంఘటనను మందమర్రి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు, ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలాముద్దీన్ లు మాట్లాడుతూ, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటివని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరిపై దాడిని ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని పిలుపునిచ్చారు. దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, కారకులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వార్త కథనాలలో ఏదైనా అభ్యంతరం ఉంటే పత్రిక యాజమాన్యాలకు ఫిర్యాదు చేయాలి కానీ పాశవికంగా దాడి చేసి, తీవ్రంగా గాయపరచడం ఏమిటని మండిపడ్డారు. పాత్రికేయుడు వెంకటేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విశ్వకర్మ యోజనతో ఆర్థిక స్థిరత్వం

**బిజెపి నేత దుర్గం అశోక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చి,కుల వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు రుణంగా అందించి, ఆర్థికంగా స్థిరపడానికి అవకాశం కల్పించారని బిజెపి నాయకుడు దుర్గం అశోక్ తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో సోమవారం ఓబిసి సామాజిక సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దుర్గం అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని బిసి లకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. కులవృత్తులు చేసుకునే వారు వృత్తి పరంగా నైపుణ్యం పొందేందుకు వారికి శిక్షణ ఇచ్చి, అదే విధంగా పనిముట్ల కొనుగోలుకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, గోల్డ్ స్మిత్ అధ్యక్షులు కట్టుకోజ్వాల వేణు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి నరసింహ చారి, ముతోజు రాజు, గొల్లపల్లి బ్రహ్మచారి, కిష్టాజి నరేష్, ఆబ్బోజు అంజయ్య, రమణ చారి, రజక సంఘం అధ్యక్షులు పెనుగొండ సమ్మయ్య, బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్పయాత్రకు తరలిన బిజెపి నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



హైదరాబాద్ లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యం లో బూత్ అధ్యక్షుల విజయ సంకల్పయాత్రకు పట్టణం, మండలం, క్యాతనపల్లి మున్సిపాలిటీ లకు చెందిన బిజెపి నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న లోక్ సభ ఎన్నికల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ విజయం సాధించి, కేంద్రంలో మరో మారు అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసభలో ఎన్నికల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బిజెపి గెలుపు దిశగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. యాత్రకు తరలిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం, దండు రాజేందర్ తదితరులు కలరు.

# నిరుపేద విద్యార్థులను చదువుకు దూరం చేయకండి...!

**గత ప్రభుత్వం లాగా కాలయాపన చేయకండి..!**

**స్కాలర్షిప్స్ని రిలీజ్ చేయండి ప్రభుత్వానికి విన్నపం...!**

**పుట్ట భాస్కర్ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ( టిఎన్ఎస్ఎఫ్)**

**బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి...**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
గత ప్రభుత్వము విద్యార్థుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల చేయిన నిర్లక్ష్యాన్ని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం చూడకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గ్రామీణ స్థాయి బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ నిరుపేద విద్యార్థుల కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉ



పకార వేతనాల పైనే చదువుకుంటున్నారు. కళాశాలలు కూడా వారిని ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు పైనే కాలేజీలో చేర్పించుకుంటున్నారు.ఇధి అందరికీ తెలిసిన విషయమే.కొన్ని సంవత్సరాలుగా ఉపకార వేతనాలు సరిగా ప్రభుత్వాలు రిలీజ్ చేయడం లేదు.దీని వలన అనేకమంది విద్యార్థులు చదువులని వదిలేశారు.కొంతమందిని కళాశాల యజమానాలు వారి సర్టిఫికెట్స్ ను ఇవ్వకపోవడం వలన, డబ్బులు కట్టలేక సర్టిఫికెట్స్ పొందలేక, కూలీ పనులుకి కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఆడపిల్లలకి తల్లిదండ్రులు డబ్బులు పెట్టి చదివించలేక పెళ్లిళ్లు చేసి అత్తవారింటికి పంపించేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం గత ప్రభుత్వం చదువుల పైన, విద్యార్థుల పైన చూపించిన నిర్లక్ష్యమే! అలాంటి నిర్లక్ష్యాన్ని ఈ ప్రభుత్వం చేయకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అతి తొందరలో స్కాలర్షిప్ ని విడుదల చేయాలని తెలుగు నాడు విద్యార్థుల సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.! లేనియెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం ఉధృతం చేసి, విద్యార్థులకు సరైన న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ( ఎస్సీ ,ఎస్టీ, బీసీ.) సంక్షేమ వసతి గృహాలల్లో భార్యల స్థానంలో భర్తల పెత్తనం ఏంటి..?

**చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న జిల్లా వెల్ఫేర్ సంక్షేమ అధికారులు..**

**(ఏఐఎస్బి) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో ఉన్న (ఎస్.సి, ఎస్.టీ,బీ.సి) సంక్షేమ బాలికల,బాలుర వసతి గృహాలల్లో ఉన్న భార్యల స్థానంలో భర్తల పెత్తనం రోజు రోజుకు మితి మీరిపోతుందని (ఏఐఎస్బి )ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యల స్థానంలో భర్తలు, వాళ్ల అన్న, తమ్ముళ్లు, కుటుంబ సభ్యులు బాలి కల, బాలుర వసతి గృహాల్లో మకాం వేసి హాస్టల్ నిర్వహణ, వంట సామాగ్రి,ఇతర కొనుగోలు, ఇతర వ్యవహారాలని వారు చక్కబేడుతున్నారని ఆయన అన్నారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా



పరిధిలో ఉన్న కొన్ని సంక్షేమ హాస్టలల్లో మహిళ వార్డెన్ బాలికల,బాలుర వసతి గృహాలల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారం (ఎస్.సి, ఎస్.టీ,బీ.సి) బాలికల,బాలుర వసతి గృహాల జిల్లా సంక్షేమ ఉన్నత అధికారుల దృష్టిలో ఉన్న వారు మామూళ్ల మత్తులో మునిగిపోయారన్నారు. భార్యలు పేరుకే వార్డెన్లు అంత వారి భర్తలు, అన్న,తమ్ముళ్ళు,కుటుంబ సభ్యుల గుపిట్లోనే అన్న చందంగా మారిందని ఆయన అన్నారు.మహిళ వార్డెన్ ల వసతి గ్రూహాలల్లో భార్యల స్థానంలో భర్తలు, అన్న, తమ్ములు, కుటుంబ సభ్యుల పెత్తనం చేలయిస్తున్న వారిపై వెం టనే చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ వెల్ఫేర్ అధికారులను జిల్లా ఉన్నత అధికారులను ఆయన కోరారు.లేని యెడల ఏఐఎస్బి విద్యార్థి సంఘాం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ను ముట్టడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల పని విలువలు మార్చాలి

**ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలి**

**ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్మికుల పని వేళలు మార్చి వారికి ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏరియా సివిల్ కార్మికుల ఆధ్వర్యంలో సింగర అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న ఎండలకు కార్మికులు డిహైడ్రేషన్ బారిన పడి, అనారోగ్య పాలు కాకుండా వారికి ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని, పని ప్రదేశాలలో ఎక్కడికి ఎక్కడా చల్లని మంచి నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కార్మికుల పని వేళలు సైతం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మార్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్యం కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేందర్, తిరుపతి, రమేష్, సది, చంటి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయండి




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ నెల 15 నుంచి 31 వరకు జరపాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ అకునూరి మురళి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్స్ చేతుల మీదుగా భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్ మాట్లాడుతూ నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని, దేశంలో నిరుద్యోగ పెరిగిపోయిందన్నారు. మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఉద్యోగాలు భర్తీ చేయటం లేదని, ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాలను ప్రయోగిస్తూన్నారని, ఎన్నికల నేపథ్యంలో నేడు సి ఏ ఏ తీసుకువచ్చారన్నారు. కావున మోడీ మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని ఈనెల 15 నుంచి 31 వరకు జరిగే భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్, యూనివర్సిటీ నాయకులు దేవిక, రవీందర్, అక్షయ్, మోహిత్, లహరి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
13-03-2024



# సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే అందని గుర్తింపు పత్రం

**గుర్తింపు పత్రం ఆలస్యంతో పెండింగ్లో కార్మికుల సమస్యలు**

**గుర్తింపు పత్రం ఇవ్వకపోతే ఆందోళనబాటే**

**ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే సింగరేణిలో ఏఐటీయూసి గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచినప్పటికీ అధికారికంగా గుర్తింపు పత్రం అందలేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షుడు, జెబిసిసిఐ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతా రామయ్య ఆరోపించారు. ఏరియాలోని కేకే 5 గని పై యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు తమపై నమ్మకంతో కార్మిక సంఘం ఎన్నికల్లో తమను గెలిపించినందుకు కార్మికులకు విప్లవ ఎన్నికల ధన్యవాదాలు తెలుపుతూ, ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా తప్పకుండా నిర్వహిస్తామన్నారు. యూనియన్ కు అధికారికంగా గుర్తింపు పత్రం ఇచ్చే విషయంలో సింగరేణి సిఎండితో చర్చలు నిర్వహించామని, ఈ నెల చివరి వారం లోపు తప్పక గుర్తింపు పత్రం ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్లనే నిర్ణయాత్మక సమావేశాలు జరగక, కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మండిపడ్డారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే వీలైనంత త్వరలో గుర్తింపు పత్రం ఇవ్వాలని యాజమాన్యం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకో లు నిర్వహిస్తామని, అవసరమైతే సమ్మెకు సైతం సిద్ధమని తెలిపారు. అదేవిధంగా కార్మికుల సిఎంపిఎఫ్ రుణాల విషయంలో యాజమాన్యం ఆలస్యం చేసిందని, ఈ విషయంపై సిఎంపిఎఫ్ అధికారులతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే కార్మికులకు సిఎంపిఎఫ్ రుణాలు వచ్చే విధంగా అన్ని గనులు, విభాగాలకు ఉత్తర్వులు అందుతాయన్నారు. పెర్క్స్ పై ఆదాయపన్ను తిరిగి చెల్లింపులు, కార్మికుల సొంతింటి పథకం, ఇంటి నిర్మాణానికి వడ్డీ లేని 20 లక్షల రూపాయల రుణం లాంటి అనేక డిమాండ్లు పెండింగ్లో ఉన్నాయని, యాజమాన్యం గుర్తింపు పత్రం వచ్చిన వెంటనే ఒక్కొక్క హామీని తప్పక నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దపల్లి బానయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ అధ్యక్షుడు జెట్టి మల్లయ్య, సీనియర్ నాయకులు డి మనోహర్, వెల్ది ప్రభాకర్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి సిహెచ్చి శర్మ, కేకే ఓసిపి ఫిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, సివిల్ విభాగం ఫిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, కేకే 5 గని ఫిట్ ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, ఆర్గనైజేషన్ కార్యదర్శి గడ్డం సంతోష్, ఫిట్ కమిటీ సభ్యులు నాగేశ్వర్ నాయక్, మేకల సంతోష్, సట్ట కొండయ్య, హేమచందర్, అంథోని దినేష్, గుమ్మడి సంపత్, పంగ చంద్రశేఖర్, బుర్ర రాజయ్య, జవ్వాజి శ్రీనివాస్, దండ భగవాన్ రెడ్డి, రాజేందర్ నాయక్, మారం రాజు, సిద్ధి సంపత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ రాకముందే కౌన్సిల్ సమావేశం నిర్వహించండి

**బిజెపి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికల కోడ్ రాకముందే మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం నిర్వహించాలని కోరుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిజెపి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత బడ్జెట్ సమావేశంలో నగరంలోని పలు సమస్యలపై చర్చించే అవకాశం రాలేదని, ప్రజల సమస్యలపై చర్చించేందుకు, డివిజన్ లో అభివృద్ధి పనులకు ఒక్కో డివిజన్ కు రూ. 10లక్షలు కేటాయించడంపై సరైన స్పష్టత రాలేదన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డివిజన్ కి కోటి రూపాయల అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి కార్పొరేటర్లు మున్సిపల్ కమిషనర్ మంద మకరందును కలిసి వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, ప్రవళిక, ఆకుల హేమలత,మల్లేష్ యాదవ్, మొట్టు విజయ్, బంటు వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధన్పాల్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి పయనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తో పాటు బిజెపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరారు. అనంతరం ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు దేశ ప్రజలందరు ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ ను కోరుకుంటున్నారని, దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన ఒకేఎత్తు అయితే గడిచిన పదేళ్ల బిజెపి నరేంద్ర మోడీ పాలన ఒకెత్తు అని గుర్తు చేశారు. ఒక్క అవినీతి మచ్చ లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చిట్టాచివరి పేదోని అదించాలనే లక్ష్యంతో గ్రామాల పట్టణాల అభివృద్దే ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలకు ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, అవస్ యోజన, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన, రైతులకు ఫసల్ భీమా యోజన, పంటకు గిట్టుబాటు ధర, ఎరువులపై సబ్సిడీ, యువతకు మేకిన్ ఇండియా ద్వారా ఉపాధి, ముద్ర లోన్స్, చేతివృత్తులకు విశ్వకర్మ యోజన, ఇలా అనేక సంక్షేమ పథకాలే కాకుండా పదేళ్ల బిజెపి హయాంలో అనేక చారిత్రాత్మక విజయాలు సాధించామని అన్నారు. ప్రధానంగా అయోధ్యలో రామ మందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్, సిటిజన్ షిప్ ఆమెండ్మెంట్ యాక్ట్, చంద్రయాన్, భారత దేశ ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి తీసుకురావడం లాంటి ఎన్నో విజయాలు బిజెపి తోనే సాధ్యం అయ్యాయని తెలిపారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసేలా చేసిన ఘనత బిజెపి పార్టీ నరేంద్రమోడీ గారిది అని, తెలంగాణలో కూడా ప్రజలందరు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని, ఇసారి బిజెపి కి చార్ సౌ పక్క అని అన్నారు. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ కి దక్క ఇవ్వడం కూడా పక్క అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు, ఇల్లేందుల మమతా, బంటు వైష్ణవ, మెట్టు విజయ్, మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులు, బీజేపీ నాయకులు భాస్కర్, హరీష్ రెడ్డి, చింతకాయల రాజేందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మనోధైర్యం కోల్పోకుండా అన్ని రంగాల్లో రెండు ఉండాలి

**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**

**ఉమెన్స్ డే వేడుకల్లో మొదటి అదనపు మెజిస్ట్రేట్ కుష్బూ ఉపాధ్యాయ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళలు మనోధైర్యం కోల్పోకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని నిజామాబాద్ మొదటి అదనపు మేజిస్ట్రేట్ ఖుష్బూ ఉపాధ్యాయా అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి లో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మహిళా పోలీస్ సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు మెజిస్ట్రేట్ ఖుష్బూ ముందుగా జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు మేజిస్ట్రేట్ ఖుష్బూ మాట్లాడుతూ మహిళలు మనోధైర్యాన్ని కోల్పోకుండా అన్ని రంగాలలో ముందుండాలని, ప్రతీ మహిళకు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆ లక్ష్యసాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా స్వేచ్ఛగా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆవుతులను అలరించాయి. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఐ.పి.ఎస్, బి. చైతన్య రెడ్డి, డాక్టర్ కిరణ్మయి, ఐ.ఎ.ఎస్ (ట్రెయినీ), తేజిత, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్.ఐ అంజమ్మ, ఎస్.ఐ పద్మ. ఎస్.ఐ కుమారి ప్రవళిక, ఆర్.ఎస్.ఐ స్రవంతి, ఆర్మూర్, బోధన్, పోలీస్ కార్యాలయం సిబ్బంది. హోమ్ గార్డ్సు సిబ్బంది, కళా బృందం పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలి

**ఇళ్ల సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి పలు ప్రాంతాలలో ఉన్న మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ ఇళ్ళ సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఇల్లు ఇళ్ల స్థలాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న కాలనీలో కరెంటు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు స్తంభాలను మంజూరు చేసి ప్రతి ఇంటికి కరెంటు మీటర్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అధికారుల వేధింపులు అరికట్టి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్, ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ నాయకులు శ్రీధర్, గంగాధర్, రామచందర్, మునవర్, స్వప్న, లతా, లావణ్య, రహమత్, భాస్కర్, నాగలక్ష్మి, షబానా సునీత, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు అంగన్వాడీ కార్యకర్తల ధర్నా

**అంగన్వాడీలను దొంగలుగా చిత్రీకరిస్తూ సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**

**సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంగన్వాడి కేంద్రాలకు ఒక్క పూట బడితో పాటు మే నెల అంతా టీచర్స్ హెల్పర్స్ కు సెలవులు ఇవ్వాలని, పనిచేయని సెల్ ఫోన్లు తిరిగి అప్పగిస్తున్నామని, 24 రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, హేల్పర్స్ పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ గౌరవాధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ... మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారని, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ ను దొంగలుగా ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలనే అంశాలు సమావేశంలో చర్చించడం లేదన్నారు. 48 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు సమావేశంలో చర్చించలేదని, వీటన్నిటిని పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ను అవినీతిపరులు రావడం ఆరోపించడం అన్యాయమని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకోవాలన్నారు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెల అంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చామన్నారు. సమ్మె అనంతరం ఈ సమస్య పైన పరిశీలించి పరిష్కారి స్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారు. ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేకసార్లు తెలియజేశారన్నారు. ఆన్లైన్ పని కోసం ఫైవ్ జి డాటా టెక్నాలజీ తో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్లైన్ పనికి వేతనం పెట్టే షరుతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పిఆర్సి లో ఐదు శాతం ఐ ఆర్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్గా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా, మే నెల సెలవులు, ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్ర కళ, మంగాదేవి, వాణి, జ్యోతి, గోదావరి, విజయ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సమ్మేళన ప్రయాణానికి జెండా ఊపిన దినేష్ కులచారి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన భారతీయ జనతా పార్టీ విజయసంకల్ప సమ్మేళనానికి ప్రయాణమైన బస్సులకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమీషా హోం శాఖ మంత్రి హాజరైన సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. వీరితో పాటుగా డిచ్పల్లి ఎంపీపీ, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మా రెడ్డి, నిజామాబాద్ అర్బన్ కార్పొరేటర్లు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్ సారు ఎక్కడ మీ పనితీరు!

**తాగునీరు రాక అలమటిస్తున్న తుంగతుర్తి ప్రజలు**

**ఎన్నిసార్లు ఎంపీడీవో కు మొరపెట్టకున్న స్పందించని అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్డు పై, కొన్ని వార్డుల్లో నీటి కొరత గత రెండు వారాల నుండి నల్లాలు రాకపోవడం నల్లాలు పెట్టిన, వారికి మాత్రం నీరు రాకపోవడం మా దురదృష్టమా అని తలలు పట్టుకుంటున్నారు ఎన్నిసార్లు గ్రామపంచాయతీ సిబ్బందిని అడిగినప్పటికీ నీళ్లు ప్రెషర్ రాట్లేదని గుసాయిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి గ్రామపంచాయతీ చుట్టూ తిరిగినప్పటికీ ఒక ట్యాంకర్ ను కూడా పెట్టి నీళ్ళు పోయడం లేదని గ్రామ ప్రజలు గగోలు పెడుతున్నారు. ఇంటి పన్ను, నల్ల పన్ను మాత్రం వసూలు చేస్తున్నారు. మాకు ఉప్పు నీళ్ల కూడా ఇచ్చే వారు కరువయ్యారు. ఇక మేము ఈ గ్రామంలో ఎలా నివసించాలని మెయిన్ రోడ్డు పై ఉన్న గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మాకు మండల అధికారులు మా గోడును విని త్రాగునీటిని అంది ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-03-2024
4

## అంబం(వై)లో యువతి అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని అంబం (వై) గ్రామానికి చెందిన గైని నాగజ్యోతి అనే వివాహిత కనబడడం లేదంటూ కుటుంబీకులు మంగళవారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఎడపల్లి ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల మేరకు అంబం (వై) గ్రామానికి చెందిన గైని నాగజ్యోతి అనే వివాహిత ఈనెల 11రాత్రి నుండి కనబడడం లేదని తండ్రి గైని మొగులయ్య పిర్యాదు చేశారన్నారు. మొగులయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైవిక్రమ్ తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పుల కు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, నోడల్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, శ్రీరాం దత్తు, భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు గౌరవించబడిన చోట దేవతలు కొలువై ఉంటారు



**ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వనం అరుణ**

**రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

సమాజంలో ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వనం అరుణ అన్నారు.రోటరీ క్లబ్ జేమ్స్ నిజామబాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా నాగారంలోని టి టి డబ్ల్యూ ఆర్ డి సి ఉమెన్స్ లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ డాక్టర్ వనం అరుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం.. అన్నింటా సగం.. అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలు అంగరంగ వైభంగా జరుపుకుంటున్నాం అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారన్నారు. మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదని స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. 'జయహో... జనయిత్రి' అంటూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నీ మారుతున్నాయి కానీ మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప అని గుర్తు చేశారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద జైనబ్, రోటరీ క్లబ్ జేమ్స్ ప్రాజెక్ట్ చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, రోటరీ క్లబ్ కార్యదర్శి బంగారు వీరబ్రహ్మం, సభ్యులు సూర్యప్రకాష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార దర్పంతో కలంపై దాడులు

**భావ స్వేచ్ఛకు తూట్లు పొడుస్తున్న పాలక ప్రభుత్వాలు**

**కలవరం రేపుతున్న జర్నలిస్టులపై వరుస దాడులు**

**జర్నలిస్ట్ వెంకటేష్ పై దాడి..**

**కలం గొంతు నొక్కేందుకే..**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా సమ స్యలను ప్రభుత్వానికి, ప్రజలకు అందిస్తూ, ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్న విలేకరులపై అధికార ధర్పంతో దాడులు జరపడం శోచనీయం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పత్రిక స్వేచ్ఛకు, పౌరుని భావ స్వేచ్ఛ హక్కుకు తూట్లు పొడుస్తున్నాయి. సమాజంలో, ప్రభు త్వంలో జరిగిన, జరుగుతున్న అవినీతిని ప్రశ్నించినందుకు పాత్రికేయులపై అధికారంలో ఉన్న పార్టీలు దాడులకు పాల్పడడం కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువైందని పేర్కొంటున్న కాంగ్రెస్ నేతలు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా పాలకులకు వ్యతిరేకంగా వార్త కథనాలు రాస్తున్నారనే నేపంతో జర్నలిస్టులపై దాడులు జరుపుతున్నారు. రెండు వారాల వ్యవధిలోనే రాష్ట్రంలో పలువురు జర్నలిస్టులపై అధికార పార్టీ నేతలు, వారి అనుచరులు దాడులకు పాల్పడడం కలవరం సృష్టిస్తుంది. మొన్నటికి మొన్న హైదరాబాద్ లో సీనియర్ జర్నలిస్ట్ శంకర్ పై దాడి సంఘటన మరవక ముందే జిల్లాలోని చెన్నూరు పట్టణంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, చెన్నూరు పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, దళితుడు జర్నలిస్ట్ వెంకటేష్ పై సోమవారం రాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఇటీవల చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా నిర్వహించే వీరన్,మాజీ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సమావేశం కావడానికి ప్రశ్నిస్తూ వెంకటేష్ వార్తా కథనాలు ప్రచురించారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో జరుగుతున్న దోపిడీని వివరిస్తూ వరుస కథనాలు ప్రచురించాడు. అవే కాకుండా స్థానిక సమస్యలను,ప్రభుత్వ తప్పిదాలను అనేకం వెంకటేష్ తన కథనాలతో ప్రజల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాడు. రేషన్ బియ్యం దందా వ్యవహారంపై ఎమ్మెల్యే వివేక్ తో జరిగిన సమావేశంపై సదరు అక్రమ వ్యాపారం చేసే వీరన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి లను ప్రస్తావిస్తూ వెంకటేష్ కథనాలను ప్రచురించారు.ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడైన వెంకటేష్ తన ప్రెస్ క్లబ్ లో ఉండగా,ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి "రేషన్ బియ్యం ఎక్కడికి పోతే నీకెందుకు" "ఎవ్వరిని ఎవరు కలిస్తే నీకెందుకు" అని నానా దుర్భాషలాడుతూ, వెంకటేష్ పై విచక్షణ రహితంగా దాడి చేసి, కొట్టి,తీవ్రంగా గాయపరిచారు. చుట్టుపక్కల వారు స్పందించడంతో దుండగులు అక్కడి నుంచి పలాయినం చిత్తగించారు. లేకపోతే వారి చేతుల్లో వెంకటేష్ ప్రాణాలే పోయి ఉండవచ్చును. సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే విలేకరులపై దాడులకు పాల్పడడం సహేతుకం కాదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పందించి, రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టు వేయడంతో పాటు, వెంకటేష్ పై హత్యా ప్రయత్నానికి పాల్పడిన దుండగులను చట్టరీత్యా కఠినంగా శిక్షిస్తూ, దాడికి కారకులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేష్ మంచిర్యాల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.జర్నలిస్టు వెంకటేష్ పై జరిగిన దాడిపై ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తక్షణమే స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# సోదర భావంతో వేడుకలను నిర్వహించుకోవాలి

**ఎస్సై దిలీప్**

**మండల ముస్లిం కమిటీ తో ప్రత్యేక సమావేశం**

**ఈ నెల రోజులు నిర్వహించుకునే కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలి**

**ఎస్సైను సన్మానించిన ముస్లిం కమిటీ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



సోదర భావంతో వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై దిలీప్ అన్నారు.మంగళవారం కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో మండల ముస్లీమ్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముందుగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ...రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తోందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ఆనందంతో.. సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని నెల రోజుల పాటు రంజాన్ వేడుకలకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎవరిని ఇబ్బంది కలిగించకుండా ఈ నెల రోజులు నిర్వహించుకునే కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడ పోలీస్ స్టేషన్ కు బదిలీల్లో నూతనంగా విచ్చేసిన ఎస్సై దిలీప్ ను కొత్తగూడ మండల ముస్లీమ్ మైనారిటీ, మజీద్ ఏ అర్ఫాత్ కమిటి అద్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మనించి ఈసందర్భంగా అధ్యక్షులు అజ్మీర్ మాట్లాడుతూ...రంజాన్ వేడుకలను కుల మతాలకు అతీతంగా వేడుకలను నిర్వహించుకుంటారని భక్తి శ్రద్ధలతో నెల రోజుల పాటు జరిగే ఉపవాస దీక్షలలో సాయంత్రం దీక్ష విరమణ ఇఫ్తార్ విందులకు బేదాభిప్రాయం లేకుండా హిందూ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హిందు ముస్లిం అంతా కలసి వేడుకలను నిర్వహించుకొని అలై బలై ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మత గురువు ముద్దసిర్,మజీద్ ముఖ్య సలహాదారులు వేంపల్లి యాకుబ్ పాషా, ఎక్స్ వార్డు సభ్యులు యాకుబ్, మౌలానా, యాకుబ్ పాషా,ఖాజా మియా,సర్వర్, ఆఫ్జల్,సద్దాం, అంజాద్, పాషా,అక్బర్ ఎజాజ్, కానిస్టేబుల్ లు కిషోర్, భరత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత కళ్యాణ్ సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దళిత కళ్యాణ్ సమితి నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళిత కళ్యాణ్ సమితి నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు దౌలత్ చక్రే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాటకులకే పరిమితమయ్యాడని అన్నారు. కానీ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రి, అదేవిధంగా శాసనసభ స్పీకర్ ఇద్దరికీ అరుదైన గౌరవాన్నిస్తూ ప్రాధాన్యత కల్పించి దళితులను గౌరవించిన సందర్భం కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో మల్లికార్జున కరిగే తో పాటు ఎంతోమంది దళిత వర్గానికి చెందిన వారు పార్టీలో అరుదైన గౌరవంతో పాలన కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పనికిరాని పథకాలు, ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ రాష్ట్ర సంపదను పూర్తిగా కొల్లగొట్టారన్నారు. ఆయన పాలనలో వారి కుటుంబం మాత్రమే రాజ భోగాలు అనుభవించిందని అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని వారి రాజభోగాల కోసం వాడుకుందన్నారు. దీంతో యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసలైన తెలంగాణ రాలేదని గ్రహించి.. ఆగ్రహించి కేసీఆర్ ను ఓడించి ఇంటికి పంపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా దళితులు అణిచివేతకు గురవుతున్న సందర్భాలను ప్రస్తావిస్తూ ఎన్నో విధాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నామని దళిత కళ్యాణ్ సమితి అధ్యక్షుడు డెవలప్ సమస్యలను ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నిటికీ త్వరలో పరిష్కారాలు తప్పనిసరిగా ఉంటాయని వారికి ఆయన భరోసా కల్పించారు. అనంతరం దళిత కళ్యాణ్ సమితి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గడుగు గంగాధర్, కేశ వేణు, నరాల రత్నాకర్, పంచరెడ్డి చరణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత కళ్యాణ్ సమితి నిజామాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రామచందర్ గైక్వాడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు విపుల్ గౌడ్, సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా ప్రారంభమైన కోట దుర్గమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కోట దుర్గమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ప్రారంభమైన ఈ వేడుకలు గురువారం వరకు మూడు రోజులపాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారికి 108 కలశాలతో, పంచామృత పండ్ల రసాల, వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు. చిన్న రాజేశ్వరి- భావన, నాయిని భారతి- బాపురెడ్డిల, ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. హనుమాన్ మాల ధరించిన స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మాతాస్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-03-24)FF_times of varha main (13-2).qxd 3/13/2024 4:45 AM Page 5



## హాస్టల్‌లో అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్న

# విద్యార్థిసంఘ నాయకునిపై అక్రమ కేసులు

**సంతోష్ పై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ జరపాలి**

**హనుమకొండ ఏసీపి దేవేందర్ రెడ్డికి వామపక్ష విద్యార్థి సంఘాల వినతిపత్రం**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా పరిధిలోని భీమారంలోని బీసీ బాలికల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి విద్యార్థి సంఘం నాయకులు ఆర్టిఐ ద్వారా సంబంధిత బీసీ సంక్షేమ శాఖను కోరారు. అనంతరం హాస్టల్ అవినీతిపై హన్మకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత బీసీ సంక్షేమశాఖ విచారణ జరుపుతున్న తరుణంలోనే హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక తన అవినీతి, అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతో, తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసం కాదని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ ఏసిపి కే.దేవేందర్ రెడ్డికి భాషబోయిన సంతోష్ పైన హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... సాధారణ ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాల రక్షణ కోసం ఉపయోగించుకోవలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను కొంతమంది ప్రభుత్వ అధికారులు, తాము చేస్తున్న అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకుని, తప్పించుకోవడానికి ఉపయోగించుకోవడం శోచనీయమని అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాలు మొదటి నుండి దళిత, గిరిజన, అణగారిన, అట్టడుగు వర్గాల పక్షాననే పోరాడుతాయనే విషయాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని కోరారు. కుల, మత, ప్రాంత లింగ వివక్షతలకు తావులేని సమానత్వ సమాజం కోసం రాజీలేని పోరాటం చేసేది వామపక్ష విద్యార్థి సంఘాలు మాత్రమేనని స్పష్టం చేశారు. కులం పేరును ఉపయోగించుకొని యదేచ్ఛగా అవినీతికి పాల్పడతామని, ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని, ప్రభుత్వ హాస్టల్ అధికారులు విద్యార్థి సంఘాల నాయకులను బెదిరించాలని చూస్తే వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు భయపడరని, పోరాటాలతోనే తగిన గుణపాఠం చెబుతామని గుర్తు చేశారు. ఈ కేసు విషయంలో సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండ నిష్పక్షపాతంగా విచారణ జరిపి, దోషిగా తేలితే సంతోష్ ను చట్టపరంగా శిక్షించాలని, లేకపోతే హాస్టల్ లో జరిగే అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణకు హాస్టల్ వార్డెన్ సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, ఏ.ఐ.ఎస్.ఎఫ్. హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, యు.ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, నాయకులు వినయ్, రాజేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కుర్నాపల్లి ఉమామహేశ్వరుని రథోత్సవం..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామంలో గల ఉమామహేశ్వర ఆలయంలో మహాశివరాత్రి నుండి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగియనున్నాయి. ఈమేరకు మంగళ వారం రథోత్సవ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు,గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పూలతో,మామిడి తోరణాలతో అందంగా అలంకరించిన రథంలో నాగ సహిత మహేశ్వరుణ్ణి ఉంచి గ్రామంలోని వీధుల్లో ఊరేగించి ఊరి చివర వరకు తీసుకెళ్లి నెలవంక చూసి తిరిగి ఆలయం వద్దకు రథాన్ని భక్తులు తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని పల్లకిలో ఉంచి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పోటీపడి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... ఉదయం నుండి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారని అన్నారు. ఆలయ ఆవరణలో వివిధ రకాల దుకాణ సముదాయాలు, తినుబండారాల దుకాణాలు వెలియడంతో భక్తులతో ప్రాంగణం కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. నేటితో ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో నేడు చక్ర తీర్థం, జాతర కొనసాగనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అనిత సాయిలు,సుమన్ మహేష్ గౌడ్, గొల్ల సాయిలు,కొండ సాయిలు,అజ్జెపు ప్రదీప్, నాయకులురవీందర్ గౌడ్, గ్రామపెద్దలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్‌లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యాచరణ


**బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా**

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి నియోజకవర్గం తెలంగాణ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం (నేడు) జరగనున్నది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోమ్, సహకార శాఖ మంత్రి అమిత్షా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గాజుల మహేందర్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు ఈ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 326 మంది బూత్ అధ్యక్షులు తరలి వెళుతున్నారని అన్నారు. 2024 సంవత్సరంలో మూడోసారి మోడీ ప్రభుత్వం బిజెపిని మరోసారి గద్దెనెక్కించాలనే లక్ష్యంతో బూత్ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భువనగిరి పార్లమెంట్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దేశం మొత్తం బిజెపి మోడీ హవా కొనసాగుతుందని, భువనగిరి పార్లమెంట్ లో బిజెపి హవా కొనసాగుతుందని భారీ విజయంతో భువనగిరి బిజెపి గెలుస్తుందని అన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.

## కాసీపేట గనిని సందర్శించిన ఏరియా జిఎం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట 1ఏ గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గనిలోని 81 డిప్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ ను సందర్శించి,అక్కడ జరుగుతున్న పని విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తన వంతు కృషి చేయాలని సూచించారు. ఎల్లవేళలా ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాందాసు, గని మేనేజర్ అల్లావుద్దీన్, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికుల మెరుగైన సేవలకు బిఎంఎస్ కృషి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

దేశంలోని బొగ్గు గని కార్మికుల మెరుగైన సేవలకు, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించుటకు అఖిల భారతీయ కాదాన్ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) కృషి చేస్తుందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బొగ్గు గని కార్మికుల కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్ఓ)లో 934 పోస్టుల భర్తీకి బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషిచేసినట్లు తెలిపారు. దేశంలో బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలు అందించుటకు సరియైన సిబ్బంది లేక పరిపాలన విభాగం అస్తవ్యస్తంగా ఉండి కార్మికులకు సరియైన సేవలు అందించక అశాంతికి గురైన కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీ బోర్డు సమావేశంలో కొత్త కాపు లక్ష్మారెడ్డి పలుమార్లు సిబ్బంది కొరతగా ఉందని,ఖాళీలు భర్తీ చేయాలని సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా దేశంలో ఉన్న సీఎంపీఎఫ్ కార్యాలయాలను సందర్శించి, శిథిలావస్థలో ఉన్న భవనాలను ఆధునికరించాలని,భవనాలు లేని చోట నూతన భవనాలను నిర్మించాలని,భవనాలను నవీకరణ చేయడం, క్లరికల్ సిబ్బంది నుండి అధికారుల వరకు సిబ్బందిని వెంటనే నియమాకం చేయాలన్నారు. ఆయన చేసిన విజ్ఞప్తి మేరకు కోల్ మినిస్ట్రీ నుండి కోల్ సెక్రెటరీ,సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ చైర్మన్ సిఎంపిఎఫ్ఓ లో నూతన సిబ్బంది నియమాకానికి మొదటి దశలో కొరతగా ఉన్న సిబ్బందిని మార్చి 6వ తేదీన తుది నోటిఫికేషన్ విడుదల చేస్తామని, భవనాల ఆధునీకరణ నూతన భవనాల నిర్మాణం చర్యలను తదుపరి దశలో చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

## పట్టణంలో కాలనీలను ఆధునికరిస్తాం..

**పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజక వర్గం ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి మంగళవారం పర్యటించి స్థానికుల కు సంబంధించి పలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం లోపించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపాలిటీలో బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే వాటిని లేకుండా చేయాలని వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ కు ఆదేశించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు, ఉన్నారు.

## వార్కారి సప్తహాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట్ గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మిఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి పూలమాల, జ్ఞాపిక, శాలువా,తో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ముస్లింలు భక్తితో నియమనిష్టలతో క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు పాటిస్తారని రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద



ప్రభుత్వ ఉన్నత పాఠశాల బిచ్కుంద లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిషోర్ మాట్లాడుతూ చదువు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిది అని తెలిపారు. పరీక్షలలో భయం లేకుండా వచ్చిన ప్రశ్నలను చక్కగా రాయాలని కోరారు.. పదవ తరగతి విద్యార్థులకు శ్రీ సాయి బుక్ స్టోర్ బిచ్కుంద వారు పరీక్ష అట్టలను పాడ్స్ పెన్నులను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తు, రాజ్ కుమార్, సంగీత, కొండల్ రెడ్డి, గంగాధర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల తొహోరెత్తించారు .

## కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్, మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో బ్యాగరీ బూదయ్య అనే రైతు వయసు 55 గల వ్యక్తి గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు ఈరోజు అనగా మంగళ వారం మధ్యాహ్నం సమయంలో కడుపులో మంట భరించలేక ఇంట్లో ఎవ్వరూ లేని సమయం చూసుకొని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు స్థానికుల సమాచార మేరకు స్థానిక నిజాంపేట మండల పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం రామయంపేట మండల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తన భార్య తెలిపిన వివరాల ప్రకారం తన భర్త కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్నాడని ఆ బాధతోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపింది ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి భార్య ఒక కూతురు ఇద్దరు కొడుకులు ఉన్నారు బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి - ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధి ఏర్పాటు...**

**కూకట్ పల్లి నియోజవర్గం అభివృద్ధి కి 10 కోట్ల నిధులు విడుదల : బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ నిధి నుండి కుకట్పల్లి నియోజకవర్గం నకు 10 కోట్ల రూపాయలు మంజూరైనవి. కలెక్టర్ ప్రోసిడింగ్ నెంబరు 153/ఎస్ ఎఫ్ డి ఐ ఏం 2023-2024/కేపీ /1- 11-3-2024 ఇవ్వడం జరిగింది. ఈ నిధుల



ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయిన బండి రమేష్ ప్రతి డివిజన్లో తిరిగి డివిజన్ లో ఉన్నటువంటి స్థానిక సమస్యలను స్థానిక నాయకుల, ప్రజాప్రతినిధుల సూచన సలహాల మేరకు , జీహెచ్ ఏం సి సమస్యలు, మెట్రో వాటర్ వర్క్ , ప్రభుత్వ పాఠశాలలో లోని సమస్యలను తెలుసుకుని నిధులను కేటాయించడం జరిగినది. కూకట్పల్లి నియోజకవర్గం లోని ఉన్నటువంటి తొమ్మిది డివిజన్ లలో ఇంజనీరింగ్ పనులకు 6.5 కోట్లు, మెట్రో వాటర్ వర్క్ కు పనులకు 1 కోటి, ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ 2 కోట్లు , ప్రతి డివిజన్లో ఎన్నో సమస్యలు ఉన్నటువంటి పరిస్థితిని గమనించి ఇచ్చిన నిధులను కేటాయించడం జరిగినది. మరో విడత నిధులతో అభివృద్ధిని కొనసాగించుతాము. అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా సాగుతుంది, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, బండి రమేష్, ఈ సందర్భంగా పేర్కొనడం జరిగినది..

# మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు మీ కృషి అభినందనీయం

**ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తెల్ల హరికృష్ణ...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు, మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ పటేల్, ఈ సందర్భంగా వారు స్పందించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మున్నూరు కాపులకు సరైన న్యాయం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలగ కృషి చేస్తుందని, అలాగే కార్పొరేషన్ విషయంలో బీసీ లో ఉన్న అన్ని వర్గాలకు సరైన న్యాయం జరిగేటట్లు మంత్రి సమావేశంలో చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు అవ్వడానికి మీ కృషి అభినందనీయం అని ఆది శీనన్నకు తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మంత్రులకు, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు..



# బాన్సువాడలో ప్రముఖ న్యాయవాది ఇంటికి వెళ్లిన ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలోని ప్రముఖ న్యాయవాది లక్ష్మీనారాయణ మూర్తి ఇంటికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి వెళ్లగా న్యాయవాది ఏనుగు రవీందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, మైలారం భాస్కర్ రెడ్డి, మాసాని అనిల్ రెడ్డి, కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్, అక్బర్, మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ 1980లో మోటూరి హృదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘంగా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గా ఏర్పడి మహిళలకు రక్షణగా మహిళ హక్కుల సాధన కోసం పోరాడుతుందన్నారు. నిరంతరం మహిళలపై జరుగుతున్న దాడులకు హింసకు హత్యలకు, హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు రక్షణగా మేమున్నామంటూ నిలుస్తున్నదన్నారు. ఇందుకు ఉదాహరణ బిల్ కీస్ భాను కేసులో నిందితులకు ప్రధాని బెలిపిచ్చి సన్మానాలు చేసినా కూడా విడుదల చేసిన విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మళ్లీ పిటిషన్ వేసి సుప్రీంకోర్టు కూడా ఆలోచించే విధంగా ఐద్వా ఆలిండియా నాయకురాలు సుభాషిని ఆలీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి దోషులను జైలుకు పంపే వరకు పోరాడిన చరిత్ర ఐద్వాకు ఉన్నదన్నారు. అదేవిధంగా ఢిల్లీలో జరిగిన ఘటనపై, హత్రాస్ లో జరిగిన ఘటనపై కానీ ఇలా దేశ నలుమూలల ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన ఐద్వా వారికి అండగా ఉంటుందని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో



నగర నాయకులు శ్రీదేవి, సంతోషి, శ్రావ్య, స్వప్న, విమల భాయ్, శారదా, కళ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# దాబా హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల శివారులో గల ఎక్స్ రోడ్ వద్ద మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ కు చెందిన డాబా హెూటల్ ను మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సక్రమంగా హెూటల్ నడిపించి అభివృద్ధి చెందాలని శంకర్ నాయక్ కు సూచించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు పటేల్, మాజీ సర్పంచ్ ఆరిగ సాయిలు, నసురుల్లాబాద్ గ్రామ అధ్యక్షుడు ఆయినాల లింగం, మాజీ జెడ్పిటిసి కిషోర్ యాదవ్, శాంతయ్య, శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

# బస్వాపూర్ సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ సొసైటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ పై డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టారు. ఈ మేరకు 12 మంది డైరెక్టర్లు నిజామాబాద్ వెళ్లి డిసిఒ నాగభూషణంకు నోటీసు ఇచ్చారు. చైర్మన్ గా కొనసాగుతున్న కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లతో విహారయాత్రకు వెళ్లినట్లు తెలిపారు. దీంతో ఆయనపై అవిశ్వాసం పెడుతున్నామని తెలిపారు. త్వరలోనే అధికారికంగా తేదీ ప్రకటిస్తామని డి సి ఓ పేర్కొన్నారు.

# టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా రామడుగు నవీన్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గా రామడుగు నవీన్ నియామకం అయ్యారు. ఈ మేరకు టీపీసీసీ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ మంగళవారం అధికారికంగా నియామక పత్రాన్ని విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన రామడుగు నవీన్ గత దశాబ్ద కాలంగా సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకంగా సేవలందిస్తున్నారు, ప్రస్తుతం ఆయన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఉన్నారు తన నియామకానికి సహకరించిన టీపీసీసీ స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కు, అలాగే మాజీ మంత్రి రాంరెడ్డి దామోధర్ రెడ్డి గారికి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామెలు గారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ గారికి టిపిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య గారికి మరియు ఇతర కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జిల్లా మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి గారి ఆశీస్సుల సహాయ సహకారాలతో తనపై టీపీసీసీ ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానని, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా మరింత మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు.

# కూకట్ పల్లి లో బీజేపీ భారీ బైక్ ర్యాలీ..

**ఈటెలరాజేందర్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం..**

**మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై కాషాయపు జెండా ఎగరడంఖాయం...రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




2024 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి మద్దతుగా సుమారు 500 బైకులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ మూసాపేట్ డివిజన్ పాండురంగానగర్ నుండి ప్రారంభమై అల్లాపూర్, కేపీహెచ్బీ, బాలాజీనగర్, కూకట్ పల్లి డివిజన్ ల మీదుగా తిరిగి మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై కాషాయపు జెండా ఎగరడం ఖాయ మన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కలిసికట్టుగా పార్టీకి పని చేసి ఈటెల రాజేందర్ ని అధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అనారోగ్యంతో బాధపడుతున్న మేడి ఉషయ్య కు ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయం

**ఎల్ ఓ సి చెక్కు అందించిన ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూరు మండలం, పాలడుగు గ్రామానికి చెందిన మేడి ఊషయ్య (70) జీవనోపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వచ్చి కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ లో నివసిస్తున్నారు. ఆయన కు రక్తనాళాలు సరిగా పనిచేయక పోవడం వలన వారి కుమారుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్ )ని అయన కార్యాలయంలో కలిసి వారి తండ్రి పరిస్థితిని వివరించ గా జీవీఆర్ వారిని నీమ్స్ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పి అక్కడ డాక్టర్ తో మాట్లాడి వారికి రక్తనాళాలకు సంబందినన(స్టంట్) ఆపరేషన్ నిమిత్తం ఎల్ఓ సి కోసం ధరకాస్తు చేపించడం జరిగింది. కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ సహకారంతోవారికి ఎల్ఓ సి ద్వారా 1 60 000 (లక్ష అరవై వేల రూపాయలు )మంజూరు అయినవి. ఆ లెటర్ ని ఊషయ్య కుమారుడు నర్సింహ జీవీఆ ర్ కార్యాలయానికి వచ్చి బండి రమేష్ ద్వారా ఆ ఎల్ ఓ సి తీసుకొని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి బండి రమేష్ కి జీవీర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవ, మేకల మైకేల్ పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ నీళ్లు గల గల పారుతున్న కాలువలు

**రైతు ఆశలు కాస్త ఉపశమనం**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తటంతో ఈరోజు తుంగతుర్తి మండలానికి కాలువలకు నీరు చేరుకున్నాయి. రైతు సోదరుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేశారు. సీజన్ ఆరంభంలో కొంతమేర వానలు ఊరించడంతో సీజన్ కలిసివస్తుందన్న ఉద్దేశంతో అన్నదాతలు పంటలు సాగు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే సాగునీటికి ఇబ్బందులు ఉండవని భావించారు. వీటికి తోడు బోర్లు, బావులు ఉండటంతో పంటలకు ఇబ్బందులు తలెత్త వని కర్షకులు అనుకున్నారు. కానీ రైతుల అంచనాలు తలకిందులయ్యాయి. ఆయకట్టు భూము ల్లో బిరబిరా ప్రవహించాల్సిన కృష్ణమ్మ సందడి లేక పంటలు వెలవెలాబోతున్నాయి. కృష్ణమ్మ కరుణించక పోతుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టిన పంటలు సాగునీరందక తడారి పోతుంటే ఆయకట్టు రైతుల కళ్లల్లో నీళ్లు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆవేదన రాష్ట్ర ప్రభుత్వం తీర్చింది. సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న రైతుల కోసం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీంతో పంట సాగు రైతులు కాస్త ఉ పశమనం కల్పించినట్లైంది.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రాబోయే 10వ తరగతి పరీక్షలను పురస్కరించుకుని ఖమ్మం సత్య సాయి సేవా సమితి పరిధిలోని పలు గ్రామాల్లోని తిమ్మినేనిపాలెం, నామవరం, చిన్న మండవ, నాగుల వంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, స్కేల్ పెన్ను మొదలగునవి పరీక్షలకు ఉపయోగపడే విధంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరపనేని శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వరరావు, ఆయా గ్రామ పెద్దలు, హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సత్యసాయి ఖమ్మం సమితి కన్వీనర్ ఆలస్యం నరసింహారావు, మైలవరం లింగయ్య , సాయి సుధాకర్, గాంధీ రెడ్డి, జిల్లా బాధ్యులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-03-24)FF_times of varha main (13-2).qxd 3/13/2024 4:45 AM Page 7



# కొండాపూర్ డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తి నుంచి కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు

### కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు: జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వడ్డెర బస్తి కదిలింది కాంగ్రెస్ పార్టీ లో చేరింది. బస్తి- కాలనీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మంచి వ్యక్తి సేవ గుణంగల నేత జగదీశ్వర్ గౌడ్ కు తోడుగా అడుగుల్లో అడుగై ముందుకు నడుస్తామని కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బాలరాజు,శ్రీను ఆధ్వర్యంలో చేరిన బస్తీ సభ్యులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్..ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి పథకం రైతు భరోసా,గృహలక్ష్మి,యువ వికాసం, వృద్ధులకు,వికలాంగులకు చేయూత,6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని,ప్రజా పాలనకు నిదర్శనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్, దినేష్, తిరుపతి, ప్రభకర్, నర్సింహ, గోపాల్, స్వామి, సాయి, మల్లేష్, దాశరథి, రాము,ంాజు, యాదయ్య, అర్జున్, భూమయ్య, శేఖర్, కుమార్,తులసి రెడ్డి,మహేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా భవన్ ప్రజావాణిలో వినతిపత్రం చేసిన

### బిజెపి పార్టి రాష్ట నాయకుడు డి యస్ వెంకన్న నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని చిన్నగూడూర్, ఉగ్గంపల్లి మధ్య ఉన్న ఆకేరు ఆనకట్టకు మరమ్మతులు చేపట్టాలని హైదరబాద్ లో ప్రజా భవన్ యందు ప్రజా వాణి లో తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు బిజెపి పార్టి రాష్ట నాయకుడు డి యస్ వెంకన్న నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వినతిపత్రంలో పేర్కొన్న వివరాలు తెలిపారు మహబుబాబాద్ జిల్లా, చిన్న గూడుర్ మండలంలో చిన్న గూడుర్ మరియు ఉగ్గంపల్లి గ్రామాల మధ్య నుండి ప్రవహిస్తున్న ఆకేరు నదిపై రైతుల శ్రేయసు కోరి సుమారు 50 సంవత్సరాల క్రితం ఆనకట్ట నిర్మించినారని కొన్ని సంవత్సరాలు ఆనకట్టలో నిలువ ఉన్న నీళ్ళను కుడి మరియు ఎడమ కాలువల ద్వారా రైతులు వారి భూములను సేద్యం చేసుకొని జీవనోపాది పొందినారని ఆనకట్ట పై అదికారుల అలసత్వం పర్యవేక్షణ లోపం ఆనకట్టను పట్టించుకునె వారు లేకా ప్రతి సంవత్సరం వచ్చే వర్షాలకు ఆకేరు వాగు పొంగి ప్రవహించటంతో ప్రతి సంవత్సరం కోతకు గురై ఆనకట్టకు ప్రమదం ఎర్పడింది, 2023 వ సంవత్సరంలో వచ్చిన భారి వర్షాలకు ఆనకట్టకు సపోర్టుగా క్రింది భాగంలో నిర్మించిన ప్లాట్ ఫామ్ పూర్తిగా కుంగ్గి పోయి ఆనకట్టకు ఎడమ వైపు ఉన్న గంగ్గంమ్మ తల్లి అలయం క్రింద భాగంలో మట్టి పూర్తిగా కొతకు గురై అలయం మాత్రమే మిగిలింది అక్కడికి వచ్చే భక్తులకు గంగ్గంమ్మ తల్లిని దర్శించుకునే భాగ్యం లేకుండా పోయింది. ఈ సంవత్సరం కూడా భారి వర్షాలు వస్తే ఆనకట్టకు భారి ప్రమాదం ఎర్పడే అవకాశాలు ఎ్కువగా ఉన్నాయి, మరియు గంగ్గమ్మ తల్లి అలయం కూడా కనుమరుగైయ్యే ప్రమాదం ఉన్నది, కావున తమరు దయతో సదరు విషయం పై అదికారులకు ఆదేశాలు ఇచ్చి నివేదిక తెప్పించుకొని ఆనకట్టను రక్షించటానికి సరిపడ నిదులు మంజూరు చేసి రైతు కుటుంభాలను కాపాడగలరని తమరిని రైతుల పక్షాన వేడుకుంటున్నాను. కాబట్టి తమరి నాయకత్వంలో ఎర్పడిన ప్రభుత్వంలో డోర్నకల్ నియోజక వర్గం పైన ప్రత్యేక శ్రద్ద చూపి అన్ని విదాలుగా అబివృద్ది చేయవలసిందిగా తమరిని వేడుకుట్టుంన్నాను అని ప్రకటనలో తెలిపారు.

# వేసవి కాలంలో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### శంకర్‌పల్లి సిఐ హాబీబుల్లాఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



వేసవి సెలవుల్లో దొంగతనాల పట్ల అప్రమ్తంగా ఉండాలని శంకర్‌పల్లి సిఐ ఎండి హబీబుల్లాఖాన్ అన్నారు. ఈ సందర్భంగా సిఐ మంగళవారం మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఊళ్లోకి వెళ్ళేవాళ్ళు విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో జమ చేసి వెళ్ళడం మంచిది. వేసవి సెలవుల్లో ఊళ్లోకి వెళ్ళేవాళ్ళు ఇరుగు పొరుగు వాళ్ళను రాత్రిళ్ళు ఇంట్లో నిద్రంచమని చెప్పండి. కుదరని పక్షంలో మంచి పటిష్టమైన తాళాలను వేసి అది కనిపించకుండా దానిపైన కర్టెన్ వేసి పక్కవారిని అటుగా గమనిస్తూ ఉండమని చెప్పండి. ఇళ్ళకు సిసి కెమెరాలు అమర్చడం వల్ల దొంగలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఊరికి వెళ్ళేవారు ఆరు బయట లైట్ వేసి వెళ్తే మంచిది. వేసవి సమయాల్లో ఆరుబయట నిద్రించువారు తమ వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఇంట్లోని బీరువాల్లో పెట్టి తాళం వేసి ఇళ్ళకు తాళం వేసుకోవడం మంచిదన్నారు. మేడ మీద నిద్ర చేసేవాళ్ళు ఇళ్ళకు తాళాలు బిగించడం మంచిదన్నారు. చాల రోజులు ఊళ్లోకి వెళ్ళేవాళ్ళు తమ సంబంధిత పోలీసు స్టేషన్ లో చెప్పి వెళ్తే మంచిదని సిఐ పేర్కొన్నారు.

# ఎంపీ అరవింద్ ప్రవర్తనకు వ్యతిరేకంగానే ప్రెస్ మీట్

- పార్టీకి వ్యతిరేకంగా ఎక్కడ వ్యవహరించలేదు
- అరవింద్, పల్లె గంగారెడ్డి కబంధహస్తాల విముక్తి కోసమే చేయక తప్పలేదు
- కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం పార్టీకి వ్యతిరేకం కాదా
- టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి రాకేష్ రెడ్డి అమ్ముడుపోయాడు
- మేము నిజాయితీగా అవినీతి లేకుండా పార్టీ కోసం పని చేస్తున్నాం
- మాకు పార్టీ భవిష్యత్తు ముఖ్యం.. ఎట్టి పరిస్థితుల్లో పార్టీని వదిలేది లేదు
- బిజెపి పార్టీ నుంచి సస్పెన్షన్ కు ఘాటుగా బదులిచ్చిన కార్పొరేటర్ మీసాల సవిత
- వెలుగులోకి వచ్చిన సంచలనాత్మక విషయాలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి నిజామాబాద్ నగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ మీసాల సవితను సస్పెండ్ చేస్తూ లేఖ పంపిన విషయం తెలిసిందే. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడినట్టు తన ప్రవర్తన పై లిఖిత పూర్వకంగా వివరణ కోరగా దానికి స్పందించిన కార్పొరేటర్ సవిత దీనికి బదులుగా ఆమె లిఖిత పూర్వకంగా బదిలిచ్చారు. ఆమె ఇచ్చిన లేఖలో పలు సంచలనాత్మక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముందుగా తాను పార్టీకి వ్యతిరేకంగా ఎక్కడా ఉల్లంఘించ లేదని తెలుపుతూ కేవలం ఎంపీ డి. అరవింద్ ప్రవర్తనకు వ్యతిరేకంగా మాత్రమే ఢిల్లీలో విలేకరులతో మాట్లాడినామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ తో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి లాంటి కబంధహస్తాలలో ఎంతోమంది అణచివేతకు గురవుతున్నారని పేర్కొన్నారు. వారి కబంధహస్తాల విముక్తి కోసం, పార్టీ భవిష్యత్తు కోసం అలా చేయక తప్పలేదు అన్నారు. అయితే నిజామాబాద్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గం లో కార్యకర్తలు, నాయకులు, సీనియర్లను వీరు బానిసలుగా చూస్తున్నారని ఆరోపించారు. గతంలో అరవింద్ భారాస నాయకురాలు కవితకు ఓ విషయంలో మద్దతు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని బహిరంగంగా విమర్శిస్తూ కవితకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం పార్టీకి వ్యతిరేకం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అప్పటి ఇంచార్జ్ మీసాల చంద్రయ్య వాహనంపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడడం పార్టీ వ్యతిరేకం కాదా అన్నారు. అంతేకాకుండా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పల్లె గంగారెడ్డి మన పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా అప్పటి ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి అనుకూలంగా పనిచేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇకపోతే తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ప్రత్యర్థి అయిన జీవన్ రెడ్డికి అమ్ముడు పోయాడని ఆరోపించారు. ఈ ఇద్దరి వల్ల పార్టీ కార్యకర్తలు, నాయకులు చాలా మనోవేదనలో ఉన్నారన్నారు. కావున వీరిద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని లేఖలో పేర్కొన్నారు. అయితే పార్టీ కోసం శ్రమిస్తూ అవినీతి లేకుండా నిజాయితీగా పనిచేస్తున్నామన్నారు. తన డివిజన్లో ఇప్పటివరకు సుమారు 950 నివాస గృహాలు, వాణిజ్య భవనాలు నిర్మాణం చేశామన్నారు. ఎక్కడా అవినీతికి పాల్పడకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటే మా స్థాయి ఏంటని ప్రశ్నిస్తారా అని నిలదీశారు. అంత అవసరమైతే తన డివిజన్లో అరవింద్ తో పాటు పల్లె గంగారెడ్డి కలిసి డివిజన్లో పర్యటించాలని, మా స్థాయి ఏంటో మీకే తెలుస్తుందని సవాలు ముసిరారు. అమాయకుల చేత బలవంతంగా ప్రెస్ మీట్ లు పెట్టించి మమ్మల్ని తిట్టించడం సిగ్గుచేటు అన్నారు. అయితే డివిజన్లో మాత్రమే కాకుండా జిల్లా వ్యాప్తంగా మీసాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు తమ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామన్నారు. తన భర్త అయిన మీసాల శ్రీనివాసరావు ప్రజా ప్రతినిధి కాకపోయినప్పటికీ ప్రజల సేవలో నిరంతరం పనిచేస్తున్నారని గుర్తు చేశారు. దీంతో అప్పటి గవర్నర్, ముఖ్యమంత్రిలో ప్రశంసలను సైతం అందుకున్నారని తెలిపారు. అంతేకాకుండా కంటేశ్వర్ రైల్వే కమాన్ బ్రిడ్జి డబుల్ రోడ్డు గా నిర్మించడానికి మీసాల శ్రీనివాస్ రావు ప్రధాన కారకుడని ప్రజలందరికీ తెలుసని చెప్పారు. అంతేకాకుండా ప్రస్తుతం కార్పొరేటర్ గా కేవలం రూ.7,800లు మాత్రమే తీసుకుంటూ నిజాయితీగా సేవలందిస్తున్నానని దీనికి సంబంధించి భగవద్గీత తో పాటు తన పిల్లల మీద ప్రమాణం చేస్తూ పార్టీ ఆఫీసులో మీడియా సమక్షంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పనిచేస్తున్నామని మీరు భగవద్గీత మీద, మీ పిల్లల మీద ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. అందుకే మాకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని ఖండించారు. ముఖ్యంగా అరవింద్, పల్లె గంగారెడ్డి ప్రవర్తనను మార్చుకొని సౌమ్యులుగా ఉండాలని సూచించారు. అందుకే ఇప్పటికైనా ఢిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కేవలం పార్టీ భవిష్యత్తు మాకు ముఖ్యం అని, ఎట్టి పరిస్థితుల్లో పార్టీని వదిలే ప్రసక్తే లేదన్నారు. అదేవిధంగా పార్టీకి నష్టం చేస్తున్న వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చత్రపతి శివాజీ వంశంలో జన్మించిన బీసీ బిడ్డలం కాబట్టి కుల పరంగా మళ్లీ అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించగలరు : మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్




టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రెవిన్యూ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పన్నుల విషయంలో ఎలాంటి తప్పులు ఉన్న సరిచేయుటకు గాను వారంలో ఆది, మంగళ, గురువారం రోజులలో ఉ.గం. 10:30 ని.ల నుండి మ. గం. 1:30 ని.ల వరకు పిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజరు అంజనీ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయరాజు, వార్డ్ ఆఫీసర్లు వీరకుమార్, జనార్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్, చారి ఉన్నారు.

# ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని గ్రామానికి చెందిన గౌడ సంఘ నాయకులు కొంపెల్లి రాంబాబు గారి సహోదరుడు కొంపెల్లి రాధాకృష్ణ -సరిత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న ఓణిల అలంకరణ వేడుక లో పాల్గొని చిన్నారి లక్ష్మీ ప్రసన్న ను ఆశీర్వదించిన. జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, కొంపల్లి వెంకటి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఆశీర్వదించారు.

# జాతీయస్థాయి క్రీడలలో రాణించిన మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:





హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు 13వ జాతీయ స్థాయి జూనియర్ వుడ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పథకాలు సాధించి సత్తా చాటారని ప్రిన్సిపాల్ రాజేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 10 నుండి 11వరకు మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలో జరిగిన 13వ జాతీయ స్థాయి జూనియర్ వుడ్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడలలో ఐనవోలు మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు బి.హరీష్ సింగల్ స్టోక్ గేమ్ లో గోల్డ్ మెడల్, శ్రీ తేజ, అరుణ్ తేజ్ డబుల్స్ స్టోక్ గేమ్ లో సిల్వర్ మెడల్, లోకేష్, గణేష్, విగ్నేష్, సహర్ష, హరీష్, శ్రీ తేజలకి టీం గేమ్ లో బ్రాంజ్ మెడల్ లను సాధించారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడలు కూడా చాలా అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు సమానంగా సమయం కేటాస్తున్నామని తెలిపారు. ఎ.టి.పి. అశోక్ శిక్షణలో విద్యార్థులు మంచి ప్రతిభని కనబరిచి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం మెడల్స్ సాధించిన క్రీడాకారులను ప్రిన్సిపాల్, కోచ్ బాలబోయిన సందీప్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శ్రీలత, శ్వేత, ఉపాధ్యాయబృందం తెలంగాణ రాష్ట్ర వుడ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కందిక ఆదర్శ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ముందస్తుగా గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ లో ఉన్న అన్ని గదులను కలియతిరిగి పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఎస్సై మాచినేని రవి మరియు సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సీఐ ఎం నాగరాజు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (13-03-24)FF_times of varha main (13-2).qxd 3/13/2024 4:45 AM Page 8

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
13-03-2024


## అమీత్ షా సభకు చింతకాని మండల బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగేటువంటి విజయ సంకల్ప సమ్మేళనం తెలంగాణ బిజెపి పోలింగ్ బూత్ స్థాయి అధ్యక్షులు నాయకులతో సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు అమీత్ షా సభకు చింతకాని మండలం బూత్ స్థాయి అధ్యక్షులు, మండల నాయకులు వెళ్లడం జరుగుతుంది.

## గోవిందపురం (ఏ) గ్రామంలో పశు వైద్య శిబిరం విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని, గోవిందపురం (ఏ) జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఖమ్మం జిల్లా వైరా వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం ఆళ్లపాడు గోవిందపురంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గేదలు ఆవులకు చూడు పరీక్షలు, కట్టని గేదెలకు ఉచిత మందుల పంపిణీ, గేద మరియు ఆవు దూడలకు నట్టల మందులు తాగించడం జరిగినది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, కావూరి జనార్ధన్ రావు,మోటమర్రి డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్రావు, కావూరి అశోక్, కావూరి మధుసూదన్ రావు, వడ్డే బోయిన మంగమ్మ, కావూరి వెంకట్రావు,షేక్ రంజాన్ సాహెబ్ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో నందు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అన్వేష్, నాగేంద్ర కుమార్, పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు గ్రామ గోపాల మిత్రులు అశోక్, నాగేశ్వరావు, అన్ని ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్ ని ప్రత్యేకంగా మండల పశు వైద్యాధికారి, అభినందించారు.

## అమిత్ షా వచ్చింది దోచుకోవడానికే..

మొదటి పేజీ తరువాయి)..

స్విస్ బ్యాంకు నుంచి నల్ల డబ్బును వెనక్కి తెప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామంటూ ఇచ్చిన హామీని మోడీ నెరవేర్చలేదని తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ మేరకు పదేండ్లలో 22 కోట్ల మందికి ఉద్యోగాలివ్వాల్సిందనీ, అలా ఇచ్చి ఉంటే తెలంగాణలో 70 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చారంటూ రాష్ట్ర ప్రజలను మోడీ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లది ఎప్పుడూ చీకటి ఒప్పందమేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక పార్టీ తొమ్మిది స్థానాల్లో అభ్యర్థులను ప్రకటిస్తే, వాటిని కాదని మరో పార్టీ నాలుగు స్థానాల్లో ప్రకటిస్తున్నాయని గుర్తుచేశారు. ఎవరైనా కాంగ్రెస్ వైపు చూస్తే అలాంటి వారి గుడ్లు పీకి గోలీలు ఆడుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళా నాయకత్వంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఒక మహిళా నాయకత్వంలో పని చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మాట తప్పకుండా మడమ తిప్పకుండా తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, ఆరు గ్యారంటీలను ఇచ్చి అమలు చేస్తున్నారని చెప్పారు. కట్టెలపొయ్యిపై వంటలతో మహిళలు పడే బాధను చూడలేక యూపీఏ హయాంలోనే రూ.400కే గ్యాస్‌ను అందించారని తెలిపారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ%ూ%ఇలా కాంగ్రెస్ అంటేనే మహిళాశక్తితో నిండి ఉందని తెలిపారు.

### బీఆర్ఎస్‌కు ఆడబిడ్డల ఉసురు

బీఆర్ఎస్ పార్టీకి మహిళల ఉసురుతాకిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డల కంట కన్నీరు మంచిది కాదనీ పెద్దలు చెబుతారనీ, వారిని ఏడిపించిన కేసీఆర్‌ను బండకేసి కొట్టారని తెలిపారు. మళ్లీ ఓట్ల కోసం వస్తే చేతులకు రొట్టెలు చేసే కర్రతో వాతలు పెట్టాలని సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మహిళా సంఘాలను దివాళా తీయించారనీ, వారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే తమ పార్టీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీ రూ.10 లక్షల పెంపుతో పాటు ఒక్కో హామీని అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నదని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను కూడా ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రజలకు నచ్చేలా పాలన చేస్తుంటే తమ ప్రభుత్వాన్ని పడగొడతామని కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌస్‌లో చిందులు వేస్తోందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కుర్చీలో దొరలే కూర్చోవాలా? రైతు బిడ్డ కూర్చో కూడదా? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కేసీఆర్, మోదీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మీరు ఓట్లేసి తెచ్చుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 93 లక్షల మంది ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనీ, తాను ముఖ్యమంత్రి అయ్యానని రేవంత్ గుర్తుచేశారు. అయ్య పేరు మీదనో, మరొకరి పేరు మీదనో కాలేదని స్పష్టం చేశారు.

### ఐదేండ్లలో కోటీశ్వరులుగా కోటి మంది మహిళలు

రాబోయే ఐదేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్వయం సహాయక మహిళా సంఘాల్లో 63 లక్షల మంది సభ్యులుగా ఉన్న వారి సంఖ్యను కోటికి పెంచాలని సూచించారు. నెల రోజుల్లో హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పారామం పక్కన మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే కొద్ది రోజుల్లో 10 లక్షల మంది మహిళలతో కవాతు చేస్తామనీ, తమ సైన్యం, బలగం మహిళలేనని ఆయన నొక్కి చెప్పారు.

### ఇబ్బందులున్నా కోటి రుణం ఇస్తాం : మల్లు భట్టి విక్రమార్క

ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా సరే%ూ% ప్రతి సంఘానికి రూ.ఒక కోటి రుణం ఇస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఐదేండ్లలో సంఘాలకు రూ.ఒక లక్ష కోట్ల రుణాలిస్తామనీ, దాని వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రుణబీమా సౌకర్యం కల్పిస్తుండటంతో ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళల కోసం తమ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలను వివరించారు.

## కేన్స్ కంపెనీ తరలిపోతున్నది

మొదటి పేజీ తరువాయి)..

ఆయనకే ఓట్లు వేస్తామన్న ఆయన, తనతో పాటు మరో పది మందితో ఓటు వేయిస్తానని చెప్పారు. తనకు రైతుబంధు కూడా రావడం లేదని, ఇప్పుడు తాను అప్పుల పాలు అయ్యానని మల్లయ్య పేర్కొన్నారు. మల్లయ్య వీడియోపై స్పందించిన కెటిఆర్, ఆ రైతు ఆవేదన తనను కదిలించిందన్నారు. త్వరలోనే ముశంపల్లి గ్రామానికి వెళ్లి మల్లయ్యతో పాటు బోర్ల రామిరెడ్డిని కలుస్తానని వెల్లడించారు.

# దళిత ముఖ్యమంత్రి భట్టిపై కుల వివక్షత తగునా

### అగ్రవర్ణాలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయమా

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆగ్రహం

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దళిత ముద్దు బిడ్డ మల్లు భట్టి విక్రమార్కను దేవుడు సాక్షిగా ముఖ్యమంత్రి వారి వెంట ఉన్న సహచర మంత్రులు కులవివక్షత చూపించటం తగుణా అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలో కెవిపిఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల, సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శి రాయి రాజా మాట్లాడుతూ... యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వ తరపునుంచి ఉపముఖ్యమంత్రిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై కుల వివక్షత చూపించడం ఇది ముమ్మాటికీ దళితులను అవమానపరచడమేనన్నారు. దేవాలయంలో సరిపడా స్టూళ్లు లేకపోతే అందరిని కింద కూర్చోబెట్టాలి తప్పితే కొంతమందికి స్టూళ్లు వేసి కొంతమందికి వేయక పోవడం తమను ఎంతగానో బాధ కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి సహచర మంత్రులు అగ్రకులానికి చెందిన వారు కాబట్టే వారందరూ పైన కూర్చుని ఒక దళిత ముఖ్యమంత్రిని కింద కూర్చోబెట్టి అవమానపరచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ వివక్షత దేవుడు ముందే జరిగిందని ఇది అగ్రకుల అహంకారాన్ని నిదర్శనమని ఇలాంటివి మరల పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. దేవాలయం ఈవో వెంటనే స్పందించి అక్కడ జరిగిన వివక్షతపై వివరణ ఇవ్వాలన్నారు. నేటి ఆధునిక యుగములో కూడా కొన్నిచోట్ల మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తూ కొన్ని వర్గాల ప్రజలను అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరలా పునరావృతం అయితే దళిత సమాజం ఏకమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బడుగు గణేష్, పానం నరేంద్ర, బడుగు నాగేశ్వరరావు, బేతి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి పార్టీలు

మొదటి పేజీ తరువాయి)..

పటేల్ ఆశయాలను నెరవేర్చగలవా అని ప్రశ్నించారు.

అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మగౌరవానికి ఏమాత్రం విలువ ఇవ్వవని ఆరోపించారు. మంగళవారం ఎల్‌బీ స్టేడియంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. తెలంగాణ ట్యాగ్‌లైన్ అయిన నీళ్లు, నిధులు, నియామకాలను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ కూడా అపహాస్యం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జవహర్‌లాల్ నెహ్రూ మొదలు రాహుల్ గాంధీ వరకు, బీఆర్ఎస్ కేసీఆర్ నుంచి కేటీఆర్, ఆ తర్వాతి తరాలు.. ఎంఐఎం బడేమియా అసదుద్దీన్, చోటేమియా అక్బరుద్దీన్ అన్నట్టుగా తమ కుటుంబ ప్రయోజనాలే ధ్యేయంగా పని చేస్తున్నాయన్నారు. రైతులు, ఓబీసీలు, యువత, మహిళలు, పేదల అభ్యున్నతి గురించి ఆ పార్టీలకు ఏమాత్రం పట్టదన్నారు. బీజేపీ, ప్రధాని మోదీతోనే ఈ వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని, డెబ్బై ఏళ్ల తర్వాత తెలంగాణను రజాకార్ల చెర నుంచి దూరం చేయగలిగేది బీజేపీ మాత్రమేనని అమిత్‌షా చెప్పారు. మోదీని మూడోసారి ప్రధానిని చేయడం, దేశంలో బీజేపీ 400 సీట్లలో గెలవడం, తెలంగాణలో 12 సీట్లలో విజయం సాధించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణలో మోదీ పట్ల ప్రజల్లో ప్రేమ చూస్తుంటే వచ్చేసారి 400 సీట్లు ఖాయంగా వస్తాయని అనిపిస్తోందన్నారు.

### రేవంత్‌కు అమిత్‌షా సవాల్

గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ హయాంలో బొగ్గు, కామన్వెల్త్‌గేమ్స్, 2 జీ, పంచకుల, అగస్టా విమానాలు ఇలా మొత్తం అవినీతి, కుంభకోణాల్లో మునిగితేలారో, లేదో చెప్పాలంటూ అమిత్‌షా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. పదేళ్ల యూపీఏ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. యూపీఏ హయాంలో తెలంగాణకు రూ.1.17 లక్షల కోట్లు వస్తే, మోదీ పదేళ్ల పాలనలో రూ.5 లక్షల కోట్లు వచ్చాయని చెప్పారు. రాహుల్‌ను ప్రధాని చేయాలని సోనియా, కేటీఆర్‌ను సీఎంను చేయాలని కేసీఆర్, పశ్చిమబెంగాల్లో తన మేనల్లుడిని సీఎంను చేయాలని మమతా బెనర్జీ, మహారాష్ట్రలో సుప్రియా సూలేను సీఎం చేయాలని శరద్‌పవార్, ఆదిత్యాఠాక్రేను సీఎం చేయాలని ఉద్ధవ్‌ఠాక్రే.. ఇలా కొడుకులు, కుమార్తెలు, అల్లుళ్లను పీఎంలు, సీఎంలు చేయాలని భావిస్తున్నారన్నారు.అవన్నీ సొంత ప్రయోజనాల పరిరక్షణకే పరిమితమైన పార్టీలని, మోదీ ప్రభుత్వం ఇందుకు పూర్తిగా విరుద్ధమని చెప్పారు. బీఆర్ఎస్‌ను భ్రష్టాచార్ రిష్వత్‌కోరి సమితిగా అభివర్ణించిన అమిత్‌షా.. ఆ పార్టీ ఓఆర్ఆర్, కాళేశ్వరం ప్రాజెక్టు, ఢిల్లీ మద్యం కుంభకోణాల్లో వేలకోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. అదే సమయంలో 23 ఏళ్లపాటు సీఎంగా, ప్రధానిగా (పదేళ్లుగా) పనిచేసిన మోదీపై 25 పైసల అవినీతికి పాల్పడినట్టుగా కూడా ప్రతిపక్ష పార్టీలు వేలెత్తి చూపలేకపోయాయని చెప్పారు. తెలంగాణలో



అత్యధిక స్థానాల్లో విజయం కోసం శ్రమించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, మహిళలు, ఇతర రంగాల వారిని కలిసి కమలం గుర్తుకు ఓటేసేలా చైతన్యపరచాలని పార్టీ నేతలకు అమిత్ షా పిలుపునిచ్చారు.

### సీఏఏ.. పౌరసత్వాన్ని ఇవ్వడానికే...

దేశంలో కొత్తగా అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)తో ఎవరి పౌరసత్వం తొలగించబోయేది లేదని అమిత్‌షా స్పష్టంచేశారు. ఈ చట్టం అమలుకు సంబంధించి తప్పుడు ఆరోపణలతో కొందరు కేంద్రంపై, బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సీఏఏ పౌరసత్వాన్ని ఇచ్చేదే తప్ప తొలగించేది కాదన్నారు. దీని ద్వారా పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్ వంటి దేశాల నుంచి భయంతో భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులకు మనదేశ పౌరసత్వం ఇస్తామని చెప్పారు. కొన్ని పార్టీలు ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తూ వాస్తవాలను పక్కదారి పట్టిస్తున్నాయని, వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించి లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసేలా నేటి నుంచే ప్రచారం మొదలుపెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటికే 9 లోక్‌సభ స్థానాలకు ప్రకటించిన పార్టీ అభ్యర్థులు.. జి.కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండిసంజయ్ (కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్), ఈటల రాజేందర్ (మల్కాజిగిరి), బూర నర్సయ్యగౌడ్ (భువనగిరి), కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (చేవెళ్ల), బీబీ పాటిల్ (జహీరాబాద్), పి,భరత్‌ప్రసాద్ (నాగర్‌కర్నూల్), మాధవీలత (హైదరాబాద్)లను సభికులకు అమిత్‌షా పరిచయం చేశారు.

## నేనే గెలిచుంటే దేశాన్ని చైతన్యం చేసేటోన్ని

మొదటి పేజీ తరువాయి)..

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో టీవీల్లోకి వస్తానని, కాళేశ్వరంపై వివరిస్తానని చెప్పారు. మంచినీటి, సాగునీటి సరఫరాలో, కరెంటు సప్లరులో, ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. 'మేం ఎంతో శ్రమించి ఇంటింటికీ మంచి నీళ్లు ఇవ్వడం కోసం మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చినం. ఆదిలాబాద్ గోండు గూడెం నుంచి నల్లగొండ లంబాడీతండా దాకా అందరికీ మంచినీళ్లు అందేలా చూసినం. బ్రహ్మాండంగా మంచినీటి సరఫరా చేసినం. ఇప్పుడున్న ప్రభుత్వానికి ఆ పథాకాన్ని నడిపే తెలివి లేదా..? ఎందుకు మిషన్ భగీరథలో సమస్యలు వస్తున్నరు..?' అంటూ ప్రశ్నించారు.

నీచంగా ముఖ్యమంత్రి భాష : ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు అడిగితే.. పండబెట్టి తొక్కుతా, పేగులు మెడలో వేసుకుంటా, చీరుతా, నరుకుతా, మానవ బాంబు అవుతా అంటున్నారని కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో తానూ పరుషంగా మాట్లాడాగానీ, సీఎం అయ్యాక ఏనాడూ అలా మాట్లాడలేదం టూ చెప్పుకొచ్చారు. 'ఇయ్యాల మళ్ల మీరు ఆళ్లకే ఓటేస్తే నష్టపోతరు. మేం రైతుబంధు ఇయ్యకపోయినా.. కరెంటు సక్కగ ఇయ్యకున్నా.. తాగు, సాగునీటి సరఫరా లేకున్నా.. మోటర్లు కాలబెట్టినా.. పొలాలు ఎండబెట్టినా.. జనం మళ్లీ తమకే ఓటేసింర్రని ఆరు గ్యారంటీలకు ఎగనామం పెడ్తరు' అంటూ హెచ్చరించారు.

### తమాషాకు ఓటేయొద్దు.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టకపోతే వాళ్లలో నిర్లక్ష్యం, అహంకారం మరింత పెరుగుతుందని ఓటర్లను హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా ఎంత బలంగా ఎగిరితే.. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన అంత బలంగా, కాపలాదారుగా కొట్లాడుతుందని భరోసా ఇచ్చారు. తమాషాకు ఓటేయొద్దని, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ సమాజం బాగా ఆలోచించి గులాబీ జెండా ఎగరేసి మన ఎంపీలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కదనభేరి సభాధ్యక్షునిగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల వ్యవహరించగా.. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, కౌశిక్‌రెడ్డి సహా పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## కావాలనే చిన్నపీటపై కూర్చున్నా

మొదటి పేజీ తరువాయి)..

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని.. మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వ హిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## త్వరలో అర్హులందరికీ తెల్లరేషన్ కార్డు

మొదటి పేజీ తరువాయి)..

విశ్రాంత న్యాయమూర్తులతో రెండు కమిటీలను నియమించింది. ప్రాజెక్టుల అవకతవకలపై విచారణ కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వం వహిస్తారు. విద్యుత్ కొనుగోలు టెండర్ల అవకతవకలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు ఆయా అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి వంద రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నాయి. ముదిరాజ్, యాదవ, కురుమ, మున్నారుకాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేర, గంగపుత్ర, ఆర్యవైశ్య, రెడ్డి, మాదిగ, మాల, కొమురం భీం ఆదివాసీ, సంత్ సేవాలాల్ లంబాడి, ఏకలవ్య మొదలగు 16 కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించిందని పొంగులేటి తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు, స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు వీలుగా ఓఆర్ఆర్ పరిధిలో 25ఎకరాల్లో కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. వచ్చే మూడు రోజుల్లో 92శాతం రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు జమ చేయనున్నట్లు మంత్రి చెప్పారు. డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు 15 అంశాలతో మహిళా శక్తి ప్రత్యేక పథకం తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు మంత్రివర్గం గ్రీన్‌సిగల్ ఇచ్చింది. 2008 డీఎస్సీ అభ్యర్దులకు మినిమం పే స్కేలు ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని నిర్ణయించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066